క్లుప్తంగా

పద్దాల వెంకమ్మ అమ్మవారికి సారె



సారెను ఊరేగింపుగా తీసుకువెళ్తున్న మహిళలు

పెరవలి: మండలంలోని అన్నవరప్పాడులో వేంచేసియున్న పద్దాల వెంకమ్మ అమ్మవారికి పులపర్తి వంశస్థులు ఆదివారం అమ్మవారికి సారె సమర్పించారు. వివిధ రకాల పిండి వంటలు, స్వీట్లతో అమ్మవారిని శాకంబరి దేవిగా అలంకరించారు. ఈ మేరకు గ్రామం లో ఊరేగింపుగా ఆడపడుచులు, మహిళలు పెద్ద ఎత్తున అమ్మవారికి సారెను పసుపు కుంకుమలతో పూజలు నిర్వహించి భక్తిశ్రద్ధలతో సమర్పించారు. అనంతరం మహిళలకు రవి కలగుడ్డ, పసుపు కుంకుమ, గాజులు, స్వీట్లు పంపిణీ చేశారు.

అమ్మవారికి చీర, సారె సమర్పణ

నిడదవోలు: పట్టణ నడిబొడ్డున వేంచేసియున్న శ్రీ నంగాలమ్మ అమ్మవారి ఆలయం ఆషాఢ మాసం సందర్భంగా ఆదివారం భక్తులతో కిటకిటలాడింది. పట్టణ నలుమూలల నుంచి తరలివచ్చిన మహిళ భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా గౌడవీధి, రెల్లి వీధి, వడ్డిల వీధి, కాపుల వీధికి చెందిన మహిళా భక్తులు అమ్మవారికి చీర, సారెలను సమర్పించారు.

126 మందికి ఉచిత వైద్య పరీక్షలు



పరీక్షలు నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

నిడదవోలు రూరల్: మండలంలోని రావిమెట్లలో రోటరీక్లబ్ నిడదవోలు టౌన్ ఆధ్వర్యంలో ఉచిత షుగర్, బీపీ నిర్ధారణ పరీక్షలు ఆదివారం నిర్వహించారు. ఈ మేరకు క్లబ్ సభ్యుడు ఇంజే శేఖర్ ఆర్థిక సహాయంతో ఏర్పాటు చేసిన ఈ శిబిరంలో పరిసర ప్రాంతాలకు చెందిన 126 మంది రోగులకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు గుబ్బల సత్యప్రసాద్, కార్యదర్శి ఆనందం, సభ్యులు మురళీకృష్ణ, పెచ్చెట్టి ఫణీసింహా, మధు, గణపతి, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

విద్యుత్‌కు రెండు రోజులు అంతరాయం

దేవరపల్లి: దేవరపల్లి సెక్షన్ పరిధిలోని రామన్న పాలెం 33/11 కేవీ సబ్‌స్టేషన్ 11 కేవీ రామన్న పాలెం రూరల్ ఫీడర్‌లో ఆర్డీడీఎస్ పనులు చేపడుతున్న కారణంగా మంగళ, బుధవారాల్లో ఉదయం 8గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలుపుదల చేస్తున్నట్టు నిడదవోలు ఈఈ ఎస్.నారాయణ అప్పారావు ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు దుమంతునిగూడెం, కొత్తగూడెం, సుబ్బరాయపురం గ్రామాలకు రెండు రోజులు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని వివరించారు.

విద్యుత్‌కు నేడు అంతరాయం

నల్లజర్ల: చీపురుగూడెం సబ్‌స్టేషన్‌లో సోమవారం పవర్ ట్రాన్స్‌ఫార్మర్లు మారుస్తున్న దృష్ట్యా ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 3 గంటల వరకు సరఫరా నిలుపుదల చేస్తున్నట్టు ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ నారాయణ అప్పారావు పేర్కొన్నారు. గృహ, వాణిజ్య, వినియోగదారులు సహకరించాలని కోరారు.

ఆరుగురు జూదరుల అరెస్ట్

నిడదవోలు రూరల్: మండలంలోని కోరుమామిడి గ్రామంలో కోడి పందేలు నిర్వహిస్తున్న ఆరుగురు వ్యక్తులను ఆదివారం అరెస్ట్ చేసినట్లు సమిశ్రగూడెం ఎస్సై ఎల్.బాలాజీ సుందరరావు తెలిపారు. ఈ మేరకు నిందితుల నుంచి రూ.1,150 నగదు, మూడు బైక్‌లు, రెండు కోళ్లు, నాలుగు కత్తులను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు పోలీసులు పేర్కొన్నారు. మండల పరిధిలో ఎవరైనా చట్ట వ్యతిరేకంగా జూదం నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు.

సారా తయారీ కేంద్రాల ధ్వంసం



బెల్లపు ఊటను ధ్వంసం చేసిన పోలీసులు

తాళ్లపూడి: ఎస్పీ నరసింహ, కొవ్వూరు డీఎస్పీ దేవకుమార్ ఆదేశాల మేరకు తాళ్లపూడి పోలీసులు సారా బట్టీలపై ఆదివారం దాడులు నిర్వహించారు. ఎస్సై టి.రామకృష్ణ సిబ్బందితో కలిసి మండలంలోని సూరయ్యపేట, భీమోలు సరిహద్దుల్లోని చింతలపూడి కాలువ గట్టుల వద్ద సారా బట్టీలు నిర్వహిస్తున్నట్లు వచ్చిన సమాచారం మేరకు తనిఖీలు చేపట్టారు. సారాకు ఉపయోగించే 4 పీపాల బెల్లం ఊటను గుర్తించి ధ్వంసం చేశారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ మండలంలో అసాంఘిక కార్యక్రమాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. మండలంలో డ్రోన్ నిఘా ఉందని హెచ్చరించారు.

ఒకరు మోసగాడు..మరొకరు వేషగాడు

- ఏడాదిగా ప్రజలకు నయవంచన
- హామీలను గాలికి వదిలేసిన వైనం
- బాబు ష్యూరిటీ–మోసం గ్యారంటీ స్కానర్‌ల ఆవిష్కరణ



స్కానర్‌ను ఆవిష్కరిస్తున్న వేణు, తలారి వెంకట్రావు, గూడూరి శ్రీనివాస్ తదితరులు

తాళ్లపూడి (కొవ్వూరు): ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తు రాష్ట్రంలో మాఫియా పాలన సాగుతుందని వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు చెల్లుబోయిన శ్రీనివాస్ వేణుగోపాల కృష్ణ అన్నారు. కొవ్వూరులోని లిటరరీ క్లబ్ వద్ద ఆదివారం కొవ్వూరు మండలం బాబు ష్యూరిటీ–మోసం గ్యారంటీ కార్యక్రమాన్ని వైఎస్సార్ సీపీ కొవ్వూరు నియోజకవర్గ ఇంచార్జి, మాజీ ఎమ్మెల్యే తలారి వెంకట్రావు అధ్యక్షతన నిర్వహించారు. రాజమండ్రి పార్లమెంట్ ఇంచార్జి డా.గూడూరి శ్రీనివాస్‌లతో కలిసి బాబు ష్యూరిటీ–మోసం గ్యారంటీ స్కానర్ పోస్టర్‌ను ఆవిష్కరించి నాయకులకు దిశా నిర్దేశం చేశారు.

20 లక్షల తల్లులకు కోత

తలారి వెంకట్రావు మాట్లాడుతూ చంద్రబాబు ఏడాది పాలనలో ఇప్పటి వరకు ఇచ్చిన హామీల ప్రకారం రూ.81 వేల కోట్లు ప్రజలకు బాకీ ఉన్నారన్నారు. తల్లికి వందనం పథకంలో సుమారు 20 లక్షల మంది తల్లులకు పథకం వర్తింప చేయకుండా మోసం చేసారన్నారు. మూడు గ్యాస్ సిలిండర్లు ఇస్తానని చెప్పి ఒకటి మాత్రమే ఇవ్వడం మోసం కాదా, 50 ఏళ్లు దాటిన బీసీ, ఎస్సీ, ఎస్టీ మహిళలకు పెన్షన్ ఇస్తానని చెప్పి ఇవ్వక పోవడం మోసం కాదా, ఉచిత బస్సు, రైతు భరోసా, మహిళలకు నెలకు రూ.1,500 ఇలా ఇచ్చిన హామీలు ఎప్పుడు అమలు చేస్తావు బాబు అన్ని ప్రశ్నించారు.

అరాచక పాలనతో భయాందోళనలు

అనంతరం జిల్లా పార్టీ అధ్యక్షుడు చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో రెడ్‌బుక్ పాలన సాగుతుందన్నారు. రాష్ట్రంలో ఇసుక మాఫియా, మట్టి దోపిడి, మద్యం దోపిడి ఇలా అన్నింటా అరాచక పాలన సాగిస్తు కేసులు పెట్టి బయపెడుతున్నారన్నారు. గత ఎన్నికల్లో జగన్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అప్పులతో రాష్ట్రం శ్రీలంకలా మారుతుందని తప్పుడు ప్రచారం చేశారు. మా ప్రభుత్వంలో రూ.3.33 లక్షల కోట్లలో 2.75 వేల కోట్లను ప్రజలకు నేరుగా అందించామన్నారు. దానికి నిదర్శనమే గ్రామాల్లో కట్టిన సచివాలయాలు, ఆర్‌బీకేలు, విలేజ్ హెల్త్ క్లీనిక్‌లు ఇలా ఎక్కడ చూసిన కనబడుతున్నాయని, పాఠశాలు అభివృద్ధి చేసారన్నారు.

- రాజమండ్రి పార్లమెంట్ ఇంచార్జి డాక్టర్ గూడూరి శ్రీనివాస్ మాట్లాడుతూ చంద్రబాబుకు ప్రజలపై ప్రేమ లేదని మోసం చేసే గుణం మాత్రమే ఉందన్నారు. వైఎస్సార్ సీపీ ప్రతిపక్ష పాత్ర సమర్థవంతంగా పోషిస్తుందని అందులో



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే తలారి వెంకట్రావు

భాగంగానే చంద్రబాబు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలుపై చేస్తున్న మోసాన్ని నాయకులు, కార్యకర్తలు ప్రజలకు వివరించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు కంతమని రమేష్, మాజీ ఎమెల్సీ కోడూరి శివరామకృష్ణ, కొవ్వూరు టౌన్ కన్వీనర్ చిట్టూరి అన్నవరం, మండల కన్వీనర్ వెంపాటి సురేష్, జిల్లా రైతు విభాగం అధ్యక్షుడు పరిమి సోమరాజు, జిల్లా అధికార ప్రతినిధి గంగధం సాయి, ఎస్సీ సెల్ నాయకుడు మెరిపో వీర్రాజు, కౌన్సిలర్లు సాయి, చందిని కార్యకర్తలు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న తానేటి వనిత

నల్లజర్ల: సార్వత్రిక ఎన్నికలలో ఒక మోసగాడు (చంద్రబాబు) మరో వేషగాడు (పవన్‌కళ్యాణ్)లు కలిసి సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తామని ఇంటింటికీ బాండ్లు పంపిణి చేసి అధికారంలోకి వచ్చి ఏడాది గడిచినా వాటి ఊసే ఎత్తడం లేదని వైఎస్సార్ సీపీ గోపాలపురం నియోజకవర్గ ఇంచార్జి, మాజీ హోం మంత్రి తానేటి వనిత ధ్వజమెత్తారు. ఆదివారం సాయంత్రం నల్లజర్లలో మండల కన్వీనర్ వెల్లంకి వెంకటసుబ్రమణ్యం అధ్యక్షతన జరిగిన మండల బాబు ష్యూరిటీ–మోసం గ్యారంటీ కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో 5 కోట్ల మంది ప్రజల్ని మోసం చేయడానికి చంద్రబాబు 40 సంవత్సరాల రాజకీయ చరిత్ర ఉపయోగపడిందని ఎద్దేవా చేశారు.

కుంటి సాకులతో కోత

మేనిఫెస్టోను పవిత్ర గ్రంథంగా భావించి ఇచ్చిన హామీలతో పాటు ఇవ్వని వాటిని సైతం అమలు చేసిన ఘనత దేశంలో వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. కరెంటు బిల్లు ఎక్కువ వచ్చిందని కుంటి సాకులు చూపి ఎందరో పిల్లలకు కోత విధించారన్నారు. రైతులకు ఏడాదికి రూ.20వేలు పెట్టుబడి సాయం, 18ఏళ్లు దాటిన మహిళలకు నెలకు రూ.1,500, నిరుద్యోగులకు 20లక్షల ఉద్యోగాలు, ఉద్యోగం లేకుంటే రూ.3వేలు నిరుద్యోగభృతి, 50ఏళ్లకే పెన్షన్ వంటి హామీలు అమలు ఎక్కడ అని ఆమె కూటమి నేతలను ప్రశ్నించారు. ఉచిత బస్సులో మహిళలు రాష్ట్రం అంతా ప్రయాణించవచ్చునని చెప్పి ఇపుడు మాట మార్చి జిల్లా దాటితే టిక్కెట్ తీసుకునేలా షరతులు విధించడం దుర్మార్గమన్నారు. జగన్ పాలనలో నాడు–నేడు కార్యక్రమం ద్వారా పాఠశాలల రూపురేఖలు మారిస్తే ,కూటమి విధానాలతో నేడు కొన్ని పాఠశాలలు మూతపడే స్థితికి వచ్చాయన్నారు.ఏడాదికి మూడు గ్యాస్ బండలు ఇస్తామని ఒక్కసారికే కొందరికే పరిమితం చేసారన్నారు. చంద్రబాబు మోసాలను ప్రజలు గ్రహించారని అందుకే ప్రజలంతా కూటమి ప్రభుత్వంపై తీవ్రవ్యతిరేకతతో ఉన్నారన్నారు. కార్యక్రమంలో నాయకులు తొమ్మండ్రు రమేష్, బంక అప్పారావు, పెండ్యాల వీరరాఘవులు, అచ్యుత శివాజీ, శ్రీనివాసరెడ్డి, హరేరామకృష్ణ, అందుగుల వెంకటేశ్వరావు, నక్కాపండు, చిన్నీ నాగూ యాదవ్, తాడిగడప శ్రీనివారావు, మహిళా అధ్యక్షురాలు యజ్ఞవరపు లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు ఇచ్చే గౌరవం ఇదేనా..?



కడలి హైమావతి

దేవరపల్లి: మహిళల పట్ల కూటమి ప్రభుత్వానికి చులకన భావం తగదని దేవరపల్లి మండల వైఎస్సార్ సీపీ మహిళా విభాగం అధ్యక్షురాలు కడలి హైమావతి హితవు పలికారు. దేవరపల్లిలో ఆదివారం ఆమె సాక్షితో మాట్లాడారు. కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో మహిళలు, చిన్నారులు, యువతులపై అఘాయిత్యాలు, హత్యలు, లైగింక వేధింపులు పెరిగిపోయాయని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. మహిల రక్షణ కోసం గత వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి తీసుకు వచ్చిన దిశ చట్టాన్ని కూటమి నిర్వీర్యం చేసిందన్నారు. మాజీ మంత్రి రోజాపై నగరి ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్ అసభ్య పదజాలంతో దూషించడం పట్ల ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళలకు కూటమి ప్రభుత్వం ఇచ్చే గౌరవం ఇదేనా అని ఆమె ప్రశ్నించారు. చేసిన వ్యాఖ్యలను తక్షణం ఉపసంహరించుకుని క్షమాపన చెప్పాలని ఆమె డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వ వైపల్యాలను ఎండగడుతున్న కారణంతో వ్యక్తి గత దూషణలకు దిగడం సరికాదని ఆమె అన్నారు. రోజాకు వైఎస్సార్ సీపీ మహిళా విభాగం అండగా ఉంటుందని, మహిళలను కించపరిస్తే సహించేది లేదని హెచ్చరించారు.

మూల్యం చెల్లించుకోక తప్పదు..బాబు

- కక్ష సాధింపులో భాగమే మిథున్‌రెడ్డి అరెస్ట్
- రాష్ట్రంలో సుపరిపాలన కాదు.. అరాచక పాలన
- మాజీ ఎమ్మెల్యే తలారి వెంకట్రావు ధ్వజం



మాజీ ఎమ్మెల్యే తలారి వెంకట్రావు

చాగల్లు: రాష్ట్రంలో జరుగుతున్నది సుపరిపాలన కాదని, ఆరాచక పాలన అని, రాజకీయ దురుద్దేశంతోనే లేని లిక్కర్ కేసును సృష్టించి ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డిని అక్రమంగా అరెస్టు చేయడం దారుణమని మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ కొవ్వూరు నియోజకవర్గం ఇన్‌చార్జి తలారి వెంకట్రావు ధ్వజమెత్తారు. ఎంపీ మిథున్ రెడ్డి అరెస్టును ఖండిస్తూ ఆదివారం ఆయన 'సాక్షి'తో మాట్లాడారు. భవిష్యత్తులో సీఎం చంద్రబాబు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. ఉద్యోగులను బెదిరించి, బ్లాక్ మెయిల్ చేసి స్టేట్‌మెంట్లు తీసుకున్నారని ఆరోపించారు. అక్రమ కేసులో ఇరికించే ప్రయత్నం చేస్తున్నారన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తుండడంతోనే వైఎస్సార్ సీపీలోని కీలక నేతలపై అక్రమ కేసులు నమోదు చేసి, అరెస్టు చేస్తున్నారని ధ్వజమెత్తారు. తమ ప్రభుత్వ హయాంలో ఒక్క బెల్ట్ షాపు లేదని, ప్రభుత్వమే పారదర్శకంగా మద్యం షాపులు నిర్వహించిందన్నారు. నేడు ఏ గ్రామంలో చూసినా బెల్ట్ షాపులు దర్శనమిస్తున్నాయన్నారు. సిట్ కట్టు కథలతో అల్లుతున్న మద్యం అక్రమ కేసు న్యాయస్థానాల్లో నిలబడదని తలారి తేల్చి చెప్పారు. ప్రభుత్వం వచ్చి 13 నెలలవుతున్నా ప్రజా సంక్షేమాన్ని పక్కన పెట్టి, రెడ్‌బుక్ రాజ్యాంగం అమలు చేస్తున్నారని వెంకట్రావు దుయ్యబట్టారు. అధికారంలోకి రాగానే నందిగం సురేష్, వల్లభనేని వంశీ, కాకాణి గోవర్ధన్‌రెడ్డి పిన్నెల్లి రామకృష్ణా రెడ్డి, పోసాని కృష్ణమురళి, జోగి రమేష్ కుమారుడిని అరెస్టు చేశారని గుర్తు చేశారు. మాజీ మంత్రి పేర్ని నాని, ఆయన భార్య జయసుధపై అక్రమ కేసులు పెట్టి అరెస్టుకు ప్రయత్నించారన్నారు. లిక్కర్ స్కాం కేసులో చెవిరెడ్డి భాస్కరరెడ్డిని కూడా అక్రమంగా అరెస్టు చేసి జైలులో నిర్బంధించారని మండిపడ్డారు. ఐపీఎస్ అధికారులు, కొమ్మినేని శ్రీనివాసరావు వంటి సీనియర్ జర్నలిస్టులను సైతం కేసులు, అరెస్టులతో కక్ష సాధిస్తున్నారని ప్రశ్నించా. ప్రభుత్వ దాష్టికలపై సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టినందుకు వైఎస్సార్ సీపీకి చెందిన సోషల్ మీడియా కార్యకర్తలు 240 మందిని జైళ్లకు పంపించారని పేర్కొన్నారు. కక్షసాధింపు రాజకీయాలు చేస్తున్న చంద్రబాబుకు గుణపాఠం చెప్పడానికి ప్రజలు సిద్ధమవుతున్నారని ఆయన అన్నారు.

నీట మునిగిన రైతన్న కష్టం



రైతులతో మాట్లాడుతున్న తహసీల్దార్, ఇరిగేషన్ అధికారులు



నీటిమునిగిన పంట పొలాలు

- దారవరంలో వేలాది ఏకరాల్లో నీట మునిగిన పొలాలు
- శాశ్వత పరిష్కారం చూపాలని రైతుల అందోళన

చాగల్లు: గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో పాటు, ఎగువ ప్రాంతాల నుంచి వస్తున్న వర్షపు నీటితో దారవరం గ్రామంలో పంట పొలాలు నీటమునిగాయి. గ్రామం చుట్టుపక్కలా వేలాది ఏకరాలు నీట మునగడంతో రైతులు అవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ మేరకు ముంపు ముంపు సమస్యకు అధికారులు శాశ్వత పరిష్కారం చూపాలని ఆదివారం గ్రామంలో ఆందోళన చేపట్టారు. పేముల కాలువతో పాటు ఎగువ ప్రాంతాల్లో కురిసిన వర్షపు నీరు దారవరం శివారు సమీపంలో ఆప్పారావు ఛానల్ ద్వారా పశ్చిమడేల్టా ప్రధాన కాలువలో చేరాలి. అయితే ప్రధాన కాలువకు ఇరిగేషన్ అధికారులు నీరు విడుదల చేయడంతో కాలువలో నీటి ఉధృతి కారణంగా నీరు ముందుకు పారక దారవరం చుట్టు పక్కల పంటపొలాలను నీట ముంచిందని వాపోతున్నారు. ఆందోళన నేపథ్యంలో కొవ్వూరు ఆర్డీవో రాణీ సుస్మిత, తహసీల్దార్ ఎం.మెరికమ్మ, ఇరిగేషన్ వ్యవసాయాధికారులు రైతులతో మాట్లాడారు. పశ్చిమ డెల్టా ప్రధాన కాలువకు నీటి విడుదల చేయడంతో బయటికి వెళ్లక పంటపొలాలు నీటమునుగుతున్నాయని, తమ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని వెంటనే చర్యలు చేపట్టాలని అధికారులను కోరారు.

శాకంబరిగా అమ్మవార్ల అలంకరణ



ఉండ్రాజవరంలో శాకంబరి అలంకరణలో గండి పోసమ్మ తల్లి



వేలివెన్నులో శాకంబరి అలంకరణలో ముత్యాలమ్మవారు



వేలివెన్నులో శాకంబరి అలంకరణలో మహంకాలమ్మ వారు

ఉండ్రాజవరం: ఆషాఢ మాసం పురష్కరించుకుని మండల వ్యాప్తంగా కొలువైయున్న వివిధ గ్రామాల అమ్మవార్లను ఆదివారం శాకంబరి అలంకరణలో దర్శనమిచ్చారు. ఈ మేరకు ఉండ్రాజవరం గ్రామం కోత్తపేటలో కోలువైయున్న శ్రీ గండి పోసమ్మ, వేలివెన్ను గ్రామంలో వేంచేసియున్న ముత్యాలమ్మ, మహంకాలమ్మ అమ్మవార్లు శాకంబరి దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా భక్తులు అమ్మవార్లను వివిధ రకాల కూరగాయాలు, నిమ్మకాయలు, ఆకుకూరలు, పండ్లుతో విశేషంగా ఆలకరించారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు అమ్మవార్లను దర్శించుకుని, తీర్థప్రసాదాలు స్వీకరించారు.

వైభవోపేతంగా దేవతలకు సారె సమర్పణ

దేవరపల్లి: దేవరపల్లి గ్రామ దేవత కడియాలమ్మ తల్లికి గ్రామస్తులు ఇటీవల ఆషాఢం సారె సమర్పించారు. దీనిని ఆదర్శంగా తీసుకుని మండలంలోని పలు గ్రామాల్లో ఆయా గ్రామ దేవతలకు భక్తులు ఆషాడం సారెను సమర్పిస్తున్నారు. ఆయా గ్రామాల్లో కొలువైయున్న గ్రామ దేవతామూర్తులకు భక్తులు గతంలో ఎన్నడూ లేని విధంగా వివిధ రకాల పండి వంటలను తయారు చేసి ఆషాఢ మాసం సారెను సమర్పించి నూతన సాంప్రదాయానికి నాంధి పలికారు. వివిధ రకాల పండి వంటలతో పాటు చీర, పసుపు కుంకుమతో పాటు చలివిడి పానకాలను అమ్మవారికి సమర్పించి గ్రామాన్ని సుభిక్షంచగా ఉంచి కాపాడాలని భక్తులు పూజలు నిర్వహించారు. ఆదివారం మండలంలోని బంధపురం గ్రామ దేవత ముత్యాలమ్మ తల్లికి గ్రామస్తులు సుమారు 300 కిలోల పండి వంటలను తయారు చేసి, గ్రామంలోని వినాయకుడి ఆలయం, వేములమ్మ తల్లి, పుంతలో ముసలమ్మ అమ్మవారు, రామాలయం ఆలయాల మీదుగా గరగ నృత్యాలతో కోలాహాలంగా ఊరేగిస్తు అమ్మవారికి సారె సమర్పించి పూజలు నిర్వహించారు. అధిక సంఖ్యలో మహిళలు, గ్రామస్తులు కార్యక్రమంలో పాల్గొని అమ్మవారికి మొక్కు తీర్చుకున్నారు. పూజల అనంతరం భక్తులకు సారెను ప్రసాదంగా పంచారు.



బంధపురంలో కొలువైన ముత్యాలమ్మ తల్లి అమ్మవారు

విద్యార్థినికి ఆర్థిక సాయం



తనుశ్రీకి ఆర్థిక సాయం అందజేస్తున్న హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ సభ్యులు

దేవరపల్లి: ఇటీవల విడుదలయినథ పదో తరగతి ఫలితాల్లో మండల స్థాయిలో ప్రథమస్థానం సాధించిన యర్నగూడెం బొల్లిన గంగరాజు జెడ్పీ హైస్కూలు విద్యార్థిని తునుశ్రీకి హెల్పింగ్ హ్యాండ్స్ వెల్ఫేర్ సొసైటీ సభ్యులు ఆర్థిక సాయాన్ని అందజేసి అభినందించారు. నూజివీడులోని ట్రిపుల్ ఐటీలో చదువుతున్న తనుశ్రీని ఆదివారం సొసైటీ సభ్యులు కలిసి రూ.2 వేలు నగదును, నోట్ పుస్తకాలు, పండ్లు అందజేసి సత్కరించారు. గోపాలపురంలోని అంబేడ్కర్ గురుకుల పాఠశాలలో చదువుతున్న త్రివేణి ద్వితీయ స్థానం సాధించడంతో రూ.1,500 ఆర్థిక సాయం అందజేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షుడు కె.బాలకృష్ణ, కార్యదర్శి తిరుపతి ప్రసాద్, గ్రేసి, తనుజ, కె.ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

నేడు చదరంగం పోటీలు

నిడదవోలు: క్లబ్ ఆఫ్ నిడదవోలు శాఖ ఆధ్వర్యంలో స్థానిక రోటరీ ఆడిటోరియంలో సోమవారం ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు విద్యార్థులకు చదరంగం పోటీలు నిర్వహిస్తున్నట్లు క్లబ్ అధ్యక్షుడు మీసాల ప్రసాద్ ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. జూనియర్స్ విభాగంలో 6,7,8 తరగతుల విద్యార్థులకు, సీనియర్స్ విభాగంలో 9,10 తరగతుల విద్యార్థులకు ఈ పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. కావున ఆసక్తి గల విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొనవచ్చని తెలిపారు.

నేడు ఉచిత కంటి వైద్య శిబిరం

ఉండ్రాజవరం: మండల కేంద్రం ఉండ్రాజవరం బౌద్ధధమ్మ పీఠంలో సోమవారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు బౌద్ధ పీఠాధిపతి బంతె అనాలియో ఆదివారం ఓ ప్రటనలో పేర్కొన్నారు. కావున ఈ అవకాశాన్ని మండల పరిధిలోని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

విద్యాభివృద్ధికి సేవా కార్యక్రమాలు



విద్యార్థులకు నగదు పురస్కారాలు అందిస్తున్న మానవత సేవా సభ్యులు

నల్లజర్ల: విద్యాభివృద్ధికి మానవత సేవా సంస్థ తరపున మరెన్నో కార్యక్రమాలు చేపట్టనున్నట్టు ట్రస్ట్ చైర్మన్ కండెపు వెంకట సూర్యనారాయణ అన్నారు. నల్లజర్లలో అల్లాడ రామయ్య కళ్యాణ మండపంలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో మండలంలోని 9 ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో పదో తరగతిలో ప్రథమ,ద్వితీయ స్థానాలు సాధించిన 18మంది విద్యార్థులకు ప్రతిభా అవార్డులు, నగదు పురస్కారాలు అందజేశారు. ప్రథమ స్థానం సాధించిన విద్యార్థికి రూ.1,000,ద్వితీయ స్థానం వచ్చిన విద్యార్థికి రూ.500లు శాలువాతో సత్కరించి జ్ఞాపికలు అందజేశారు. కార్యక్రమానికి మండలశాఖ అధ్యక్షుడు పాకలపాటి వెంకటేశ్వరావు అధ్యక్షత వహించగా, భోగవల్లివెంకట సుబ్బారావు, గుళ్ళపూడివెంకటరత్నం, నెక్కలపూడి ప్రతాప్, ఐడీవీ అప్పారావు, దావులూరి చిరంజీవి, ప్రత్తి వీరయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

డిమాండ్ల సాధనకు ఐక్యంగా పోరాడాలి



నిరసన తెలుపుతున్న సీఐటీయూ నాయకులు, మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికులు

తాళ్లపూడి (కొవ్వూరు): రాష్ట్ర వ్యాప్త మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికుల నిరవధిక సమ్మెలో భాగంగా ఆదివారం కొవ్వూరు బస్టాండ్ సెంటర్లో ఐదో రోజు సీఐటీయూ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఎం.సుందర్ బాబు మాట్లాడుతూ గతంలో జీవో 279 ఒప్పంద కాంట్రాక్టు కార్మికులుగా పనిచేసిన వారందరిని గత ప్రభుత్వం ఆప్కాస్ వ్యవస్థ ద్వారా ప్రభుత్వం నేరుగా జీతాలు చెల్లించిందని, ప్రస్తుత కూటమిలో ప్రభుత్వానికి సంబంధంలేని కార్మికులుగా ఒప్పందానికి పెట్టుకున్నట్లుగా కాంట్రాక్ట్ వ్యవస్థకు నెట్టడం అత్యంత దుర్మార్గమన్నారు. కార్మికులు ఐక్యంగా పోరాడితే అంతిమ విజయం కార్మికులదేనన్నారు. సోమవారం నాటికి ప్రభుత్వం సానుకూలంగా స్పందించకపోతే సమ్మెను మరింత ఉధృతం చేస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు భూపతి రవీంద్ర, కార్యదర్శి పూజారి వాసు, కోశాధికారి కళ్యాణ్ రాజేష్, కార్మికులు పాల్గొన్నారు.